సూర్య
నేటి దినపత్రిక
17వ వసంతంలోకి
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 03 మే 2024 | పేజీలు 8

# పెనుమూరులో గాలివాన.. భీభత్సం

- నేలకొరిగిన వరి పంట, విద్యుత్ స్తంభాలు
- విద్యుత్ అంతరాయం


పెనుమూరులో గాలివానకు నేలకొరిగిన వరి, విద్యుత్ తీగలు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో గురువారం మధ్యాహ్నం గాలివాన బీభత్సం సృష్టించింది. ఎండ తీవ్రత అల్లాడిపోయిన మండల ప్రజలకు గురువారం మధ్యాహ్నం వరుణదేవుడు కరుణించడంతో మోస్తారు గాలివాన కురవడంతో వాతావరణం చల్లబడడం వల్ల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. మండలంలోని రామకృష్ణాపురం పంచాయతీ రాస రంగయ్యగారి పల్లి రైతు దూది నారాయణస్వామి, దూది త్యాగరాజు సాగు చేస్తున్న వరి పంట కోత దశలో ఉన్న ఈ పంట గాలి వాన బీభక్షంతో నేలకొరిగి నీటిపాలైందని తీవ్రఆందోళనకు గురయ్యారు. ఈ గాలి వాన

మిగతా 2లో

# పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి 5, 6 తేదీల వరకు అవకాశం

- జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ 16,571 మంది ఓటర్లు
- 6,7వ తేదీల్లో హెూం ఓటింగ్‌కు అవకాశం - జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తూ చిత్తూరు జిల్లాలో ఓటు హక్కు కలిగిన ప్రభుత్వ ఉద్యోగులు ఈ నెల 5,6వ తేదిల్లో ఓటు హక్కు రిజిస్టరైన సంబంధిత ఆర్ఓల కార్యాలయాల్లో తమ ఓటును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించు కోవచ్చునని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ తెలిపారు. గురువారం స్థానిక జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో సార్వత్రిక ఎన్నికలు 2024లో భాగంగా మే 13న జరగనున్న పోలింగ్ నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టర్ విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం ఫారం-12, 12 డి ద్వారా 16,571 మంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోనున్నారన్నారు. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ఈ నెల 5,6 వ తేదిల్లో పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తారని, అందుకు సంబంధించి ఏప్రిల్ 26వ తేదీ వరకు ఫారం 12, 12 డి లకు సంబంధించి దరఖాస్తులు అందాయన్నారు. చిత్తూరు జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తూ చిత్తూరు జిల్లాలో ఓటు హక్కు కలిగిన 11,042 మంది ప్రభుత్వ ఉద్యోగులు, 929 మంది అత్యవసర సర్వీసుల శాఖలైన వైద్య,

మిగతా 2లో


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్



# జగన్ సైకో.. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు...

-ఓటమి భయంతోనే ఒంగోలుకు పారిపోయిన చెవిరెడ్డి
-పాపాల పెదిరెడ్డిని ఎన్నికల్లో తరిమికొట్టండి..
-చంద్రబాబు కాదు వృద్ధుడు... జగనే అసలైన ముసలోడు
- నానిని గెలిపించండి.. చంద్రగిరిని అభివృద్ధి చేసే బాధ్యత నాది..
- యువగళం సభలో నారా లోకేష్...

**చంద్రగిరి మేజర్‌న్యూస్:** విజయనగర సామ్రాజ్యానికి రాజధాని చంద్రగిరి.. ఎంతో పవిత్రమైన నేల ఇది. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి ఇద్దరు ముఖ్యమంత్రులు చేసిన నేల ఇది. ఇటువంటి నేలలో పుట్టిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జనాల చెవిలో పువ్వులు పెట్టి ఓటమి భయంతో ఒంగోలుకు పారిపోయారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పేర్కొన్నారు. తిరుపతి జిల్లా చంద్రగిరిలో యువతతో హలో లోకేష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నారా లోకేష్ మాట్లాడుతూ ఈ మధ్య జగన్ పదే పదే చంద్రబాబును ముసలివాడు అంటున్నారు. ఈ రోజు తెలిపోవాలి ఎవరు ముసలివాడో అని అన్నారు. దేవుడి వద్ద కొబ్బరి కాయ వంగి కొట్టలేని వాడు ముసలోడు కాదా అని ప్రశ్నించారు. నేను సీఎం జగన్‌రెడ్డికి ఒక ఛాలెంజ్ చేస్తున్నా తిరుమల శ్రీవారి పాదాలచెంతకు అలిపిరి నుండి నడిచేందుకు జగన్ చంద్ర బాబు మధ్య పోటీకి సిద్ధమా అని ప్రశ్నించారు. నడవలేని వాడు జగన్ ముసలి వాడు అని నారాలోకేష్ విమర్శించారు.జగన్ టైం డేట్ నువ్వు ఫిక్స్ చెయ్, చంద్రబాబును నేను తీసుకొస్తానని

మిగతా 5లో

# భాధ్యతతో ఎన్నికల విధులు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్
- ఎన్నికల విధులుపై సిబ్బందికి అవగాహన .. ఎన్నికల అధికారి అదితి సింగ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బంది బాధ్యతతో ఎన్నికల నియమవళిని పాటిస్తూ ఎన్నికలు సజావుగా జరిగే విధంగా అన్ని జాగ్రత్త తీసుకుంటూ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. కచ్చపి ఆడిటోరియంలో గురువారం సార్వత్రిక ఎన్నికల 2024 పై అసెంబ్లీ నియోజక వర్గంలో ఎన్నికల విధుల్లో పాల్గొంట్టున్న ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల అధికారి, కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ ఆధ్వర్యంలో 2వ విడత ఎన్నికల విధులుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ రూపొందించిన సూచనలు, నిర్ణయాలను మనమంతా పాటించాలని, ఎన్నికల రోజు ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రాల్లో మీకు కేటాయించిన ఎన్నికల విధులను బాధ్యతతో నిర్వహించాలని, ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. అదేవిధంగా ప్రిసైడింగ్

మిగతా 2లో



సదస్సులో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



మాటకు కట్టుబడే నాయకుడు

# జగన్మోహన్‌రెడ్డి

- పేదల అభ్యున్నతికి కృషి
- రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఛైర్మన్ పొణక దేవసేనమ్మ

**గూడూరు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాటకు కట్టుబడి పేదల అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న నాయకుడని రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పరేషన్ ఛైర్మెన్ పొణక దేవసేనమ్మ పేర్కొన్నారు. గురువారం గూడూరు పట్టణపరిధిలో నాయకులు కార్యకర్తలతో కలసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ

మిగతా 2లో

# గ్లాసు దెబ్బకు ఫ్యాన్ విలవిల

- తిరుపతి రోజురోజుకీ పుంజుకుంటున్న జనసేన
- నైనారు శ్రీనివాసులు ఆధ్వర్యంలో 750 మంది జనసేన టిడిపిలో చేరిక
- ప్రజా సేవతో కూటమి విజయ పయనం : ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతిలో రోజురోజుకీ జనసేన పుంజుకుంటూ ఎన్డీఏ కూటమి గాజుగ్లాసు దెబ్బకు ఫ్యాన్ విలవిల ఆడుతోంది. భారీ చేరికలతో గాజు గ్లాసు విజయ పదంలో దూసుకుపోతుంది. ఇందుకు నిదర్శనం అధికార వైసిపి పార్టీ నుండి ప్రతిరోజు వందల మంది తిరుపతిలోని వివిధ వార్డుల నుండి జనసేన బాట పట్టారు. ఇందులో భాగంగా నైనారు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆయన మద్దతుదారులు సుమారు 750 మంది వైసీపీని వీడి తెలుగుదేశం జనసేన పార్టీ

మిగతా 2లో



## పెనుమూరులో గాలివాన..భీభత్సం

( మొదటిపేజీ తరువాయి...)



బీభత్సం వల్ల మండలంలోని తాటిమాకుల పల్లి పంచాయతీ అత్తమాగులపల్లి గ్రామంలో బలమైన గాలులు రావడంతో విద్యుత్ స్తంభం నేలకొరిగింది. పలు ప్రాంతాలలో విద్యుత్ తీగలు మరమ్మతులకు గురయ్యాయి దీంతో పలు ప్రాంతాలలో విద్యుత్ కోత ఏర్పడింది. అలాగే పలు చోట్ల విద్యుత్ తీగలపై చెట్టుకొమ్మలు పడడంతో విద్యుత్ శాఖ అధికారుల ప్రవతమై మరమ్మతు పనులను చేపట్టారు.

## భాధ్యతతో ఎన్నికల విధులు నిర్వహించాలి

( మొదటిపేజీ తరువాయి...)



అధికారులు పి.ఓ డైరి, పి.ఓ రిపోర్ట్ ఎప్పటికప్పుడు ఎన్నికల రోజు నమోదు చేయాలన్నారు. ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో భాధ్యతలు నిర్వహించే అధికారులు 12వ తేది ఎస్వీ ఆర్ట్స్ కళాశాల వద్దకు వచ్చి మీ పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవియంలను, వివి ఫ్యాట్లను, మిగతా సామాగ్రి అన్నింటిని స్వాదీనం చేసుకోవాలని, 13వ తేది పోలింగ్ రోజు ఉదయం 5 గంటలకు పోలింగ్ కేంద్రాల్లో సిద్దంగా వుండాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభించి, సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ సాగుతుందని, పోలింగ్ విధులు మనమంతా సమన్వయంతో సజావుగా సాగేలా పని చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అవగాహన ట్రైనర్ చంద్రమౌళి, అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య పాల్గొన్నారు.

## పల్లాలులో వైకాపా ప్రచారం జోష్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని పల్లాలు పంచాయితీలో వైకాపా ఎన్నికల ప్రచారం జోష్‌ను నింపింది. గురువారం మండలంలోని వైకాపా నాయకులు జీడీ నెల్లూరు వైసీపీ అభ్యర్థి కృపా లక్ష్మి కి మద్దతుగా ప్రచారాన్ని చేపట్టారు. మండలంలో వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు ఏ ప్రభుత్వంలో జరగలేదని వారు వివరించారు. ఇంటింటికి వెళ్లి వైసిపి అభ్యర్థి కృపా లక్ష్మి కి కేటాయించిన ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. మండలంలోని వైకాపా నాయకులందరూ ఒకే తాటిపై నిలబడి ప్రచారం చేయడంతో ప్రచారం జోష్ ను నింపింది. అనంతరం వైసిపి అభ్యర్థి కృపా లక్ష్మి గ్రామాల్లో పర్యటించి ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు పేట ధనంజయల్ రెడ్డి, భీమశంకర్ రెడ్డి, పురుషోత్తం, మాధవరావు, బోడి రెడ్డి నారాయణరెడ్డి, బట్టే సుబ్రమణ్యం, రాజా, జగదీశ్వర్ రెడ్డి, ఎస్ ధనుంజయ రెడ్డి, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో వైకాపా నాయకులు

## చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** చంద్రబాబు తోనే రాష్ట్ర భవిష్యత్తు అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్ అన్నారు. కార్వేటినగరం మండలం ఎర్రమరాజు పల్లి పంచాయతీలో మన ఇంటికి మన థామస్ కార్యక్రమం లో థామస్ సమక్షంలో తెలుగు దేశం పార్టీ కండువా కప్పుకున్న వైఎస్ఆర్ సీపీ నాయకుడు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే అన్ని రాష్ట్రాల్లో రాజధానులు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ మాత్రం రాజధాని లేని రాష్ట్రంగా ఉందన్నారు. చంద్రబాబు అధికారంలోకొస్తే రాజధాని నిర్మిస్తారన్నారు. నిరుద్యోగులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడం, మహిళలందరికీ ఆర్టీసీలో ఉచిత ప్రయాణం. మెగా డీఎస్సీ, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ ఉచిత, ఉద్యోగ భృతి 3000, ఫంక్షన్ 4000 అందించడం, వికలాంగులకు 6000 , వంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. రాను ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ సైకిల్ గుర్తుపై ఓటు, ఎంపీ అభ్యర్థి దగ్గు మళ్ల ప్రసాదరావు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెంగల రాయ్ యాదవ్,రాష్ట్ర రైతు కార్యనిర్వహాక కార్యదర్శి జనార్ధన రాజు,జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వర రాజు,నియోజక వర్గం బి.సి.సెల్ అధ్యక్షులు రవి యాదవ్ ,మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ,మండల యువత అధ్యక్షులు తోటి మురళి,రాజా .సందాని, హరి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్లాసు దెబ్బకు ఫ్యాన్ విలవిల

( మొదటిపేజీ తరువాయి...)



తీర్పుచుకున్నారు. గురువారం గురు లక్ష్మి హోటల్లో జరిగిన చేరికల్లో శ్రీహరి బస్టాండ్ స్టేషన్ ఆటో యూనియన్ నాయకులు ప్రశాంత్ రాయల్, కిషోర్, మదన్ రాయల్ తో పాటు స్వాతి, మాధవ, లతా, పాండి సులోచన, నాగరాజు, బాలాజీ, జ్యోతి, ప్రకాష్ వారి కుటుంబాలు, తిరుపతి నియోజకవర్గం జనసేన పార్టీ అబ్జర్వర్ కూరగాయల లక్ష్మీపతి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, బిజెపి ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ పాల్గొని జనసేన టిడిపి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం వైసిపి వ్యతిరేకత ప్రజలలో రాసుకుందని, దీంతో ఆ పార్టీ రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ సాగనపడానికి సిద్ధంగా ఉన్నారని, ప్రజలకు సేవ చేయడమే ఎన్డీఏ కూటమి నేతల లక్ష్యమని తెలిపారు. ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, తనయుడు అభినయ్ రెడ్డీల అరాచకాలను భరించలేక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని కీలక నాయకులంతా ఒక్కొక్కరుగా వీడుతున్నారన్నారు. త్వరలో తిరపతిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఖాళీ కావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఆధ్మాత్మిక నగరాన్ని అప్రదిష్టపాలు చేసిన వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థికి ప్రజలు తగిన బుద్ది చెప్పేందుకు ఎదురుచూస్తున్నారని తెలిపారు. సుపరిపాలన కోసం కేంద్రంలో మోదిని రాష్ట్రంలో చంద్రబాబు నాయుడులను గెలిపించాలని తిరుపతి పార్లమెంట్ బిజెపి ఎంపి అభ్యర్థి వరప్రసాద్ కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో తిరుపతి నియోజక వర్గం అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు. ఎన్నికల్లో గాజు గుర్తుపై ఓటేసి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులను గెలిపించాలని పార్లమెంట్ కు కమలం గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని వరప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మబ్బు దేవనారాయణ రెడ్డి, పులుగోరు మురళీ కృష్ణారెడ్డి, బుల్లెట్ రమణ, వట్టికుంట శంకర్నారాయణ, సింగంశెట్టి సుబ్బరామయ్య, పాటకం వెంకటేష్, ధర్మ యాదవ్, వెంకట్ రాయల్, కాంగ్ర లక్ష్మీపతి నాయుడు, బిజెపి నాయకులు వరప్రసాద్, జనసేన నాయకులు సరితా నాగరాజు, ఆనంద్, నెలవాయి మురళి, గుత్తా నాగరాజ రాయల్, కేశవులు, అశోక్ కుమార్, వెంకట్రాయలు, పోకల జనార్ధన్, మనీ, అలివేలు శ్రీనివాసులు, పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి 5, 6 తేదీల వరకు అవకాశం

( మొదటిపేజీ తరువాయి...)

పశుసంవర్ధక, ఇతర శాఖల ఉద్యోగులు తమ ఓటు హక్కు రిజిష్టరు అయిన సంబంధిత ఆర్ఓ కార్యాలయాలలో ఈ నెల 5,6వ తేదీల్లో, చిత్తూరు జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తూ ఇతర జిల్లాలో ఓటు హక్కు కలిగిన 3,449 మంది ప్రభుత్వ ఉద్యోగులు, 585 మంది అత్యవసర సర్వీసుల శాఖల ఉద్యో గులు ఈ నెల 5, 6వ తేదిలలో జిల్లా సచివాలయంలో తమ ఓటు హక్కును వినియోగించు కోవచ్చునన్నారు. ఈ నెల 5న పిఓలు, ఎపిఓలు, ఓపిఓ, మైక్రో అబ్జర్వర్లులు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని, పోలింగ్ రోజున ఎన్నికల విధులలో పాల్గొంటున్న అత్యవసర శాఖల ఉద్యోగులు 6వ తేదీన తమ ఓటు హక్కును పోస్టల్ బాలెట్ ద్వారా వినియోగించు కోవచ్చునని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవడానికి ఈ నెల 5,6వ తేదీల్లో మాత్రమే అవ కాశం వుందని గడువు దాటినా అనంతరం పోస్టల్ బ్యాలెట్ అనుమతించబడదని ఈ విషయా న్ని గమనించాలని తెలిపారు. చిత్తూరు జిల్లాలో ఓటు హక్కు కలిగి చిత్తూరులో ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ప్రభుత్వ ఉద్యోగులు వివిధ కారణాల ద్వారా ఏప్రిల్ 26వ తేదిలోపు పోస్టల్ బ్యాలె ట్‌కు దరఖాస్తు చేసుకోలేనివారు 5, 6వ తేదీల్లో తమకు ఓటు ఉన్న సంబందిత ఆర్ ఓ కార్యాలయాలలో తమ ఓటు హక్కువినియోగించుకోవడానికి అవకాశం కల్పించటం జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే సమయంలో తమ వెంట ఆధార్ కార్డు, ఓటరు ఐ డి, ఎన్నికల విధులకు సంబంధించి ఉత్తర్వులు తప్పక తీసుకు రావాలని తెలిపారు. హెూం ఓటింగ్ విధానం ను వినియోగించు కోవడానికి అర్హత పొందిన 566 మంది ఈ నెల 6, 7వ తేదీలలో తమ ఓటు హక్కు ను వినియోగించు కునే అవకాశం కల్పించడం జరిగిందని, సూచించిన తేదీలలో హెూం ఓటర్లు ఇంటి వద్ద అందుబాటులో ఉండాలని తెలిపారు. జిల్లాలో 3,380 మంది సర్వీసు ఓటర్లు తమకు అందిన పోస్టల్ బ్యాలెట్ ను డౌన్లోడ్ చేసుకొని తమ పోస్టల్ బ్యాలెట్ ను సంబందిత ఆర్ ఓ కార్యాలయాలకు ఈ నెల 10వ తేదీలోపు చేరేలా పోస్టు చేయవలసివుంటుందనన్నారు. జిల్లాలో 15, 63,911 మంది ఓటర్లకు గాను మే 1వ తేదీన సాయంత్రం 5 గంటలలోపు 1,99,005 మందికి ఓటర్ స్లిప్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియను ఈ నెల ఆరో తేదీలోపు పూర్తి చేయడం జరుగుతుందనన్నారు.నగదు సీజర్ లో భాగంగా రూ.2,63,03,038 నగదును సీజ్ చేయడం జరిగిందని, ఇందులో సరైన ఆధారాలు చూపిన నగదును తిరిగి చెల్లించటం జరిగిందని అన్నారు. ఎక్సైజ్ శాఖ ద్వారా 286 కేసులు నమోదు చేయడం జరిగిందని, లా అండ్ ఆర్డర్ ద్వారా 332 బైండ్ ఓవర్ కేసులు నమోదు చేయడం జరిగిందని, ఇందులో తొమ్మిది గంజాయి కేసులు నమోదు కావడం జరిగిందని, ఎం సి సి కింద 28 కేస్ లో నమోదు కావడం జరిగిందన్నారు. చిత్తూరు జిల్లాలో పలమనేరు,కుప్పం, పూతలపట్టు నియోజక వర్గాలలో త్రాగునీటి ఎద్దడి ఉన్నదని, వీలైనంత త్వరగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. జిల్లాలో దాదాపుగా 5600 పి డబ్ల్యు డి సోర్సెస్ ఉన్నాయని, ఇందులో దాదాపు 502 సోర్సెస్ మరమ్మత్తుకు గురి కావడం జరిగిందని, వాటి మరమ్మతు చేయించడం జరుగుతున్నదని తెలిపారు. కొన్ని ప్రదేశాలలో రైతుల నుండి కూడా త్రాగునీటికి అవసరమైన నీటిని సేకరించి పంపిణీ చేయడం జరుగుతుందని, మరికొద్ది ప్రదేశాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు 172 చిత్తూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పి. శ్రీనివాసులు, అసిస్టెంట్ కలెక్టర్ డి.హిమ వంశీ డిఆర్ఓ బి.పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డి

( మొదటిపేజీ తరువాయి...)

ఇచ్చిన హామీలను చిత్త శుద్ధితో అమలు చేసి మీ ఇంట్లో మేలు జరిగి ఉంటే మాకు ఓటు వేయండని అడుగుతున్న ధీశాలి జగన్ అన్నారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్న చందాన తాము అమలు చేస్తున్న పథకాలనే మ్యానిఫెస్టోలో పెట్టి ఇపుడు చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందాన అలవి కాని హామీలను ఒక్కోటి మ్యానిఫెస్టో నుంచి తొలగిస్తున్న ప్రతిపక్ష నాయకుడిని ప్రజలు నమ్మే స్థితి లేదని పేర్కొన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎంపీగా గురుమూర్తి, ఎమ్మెల్యేగా మురళి ధర్ ను అత్యధిక ఓట్లతో గెలిపించాలని స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ దేవసేనమ్మ పిలుపునిచ్చారు. గూడూరు పట్టణంలోని 15 వ వార్డు పరిధిలో ఉన్న తూర్పు వీధి, పటేల్ వీధి, మసీదు వీధి తదితర ప్రాంతాల్లో వైకాపా ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. స్థానిక నాయకులు కార్యకర్తలు మహిళలు దేవసేనమ్మకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి వైకాపా అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో వైకాపాను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. గడిచిన ఐదేళ్లలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. అమలు చేసే పథకాలనే ఆయన మేనిఫెస్టోలో చేర్చారన్నారు. ప్రతిపక్షాలు అలవి కాని హామీలతో ప్రజలకు పథకాలు ఎరవేస్తున్నారని విమర్శించారు. పేదలకు అభివృద్ధి, సంక్షేమం అందాలంటే జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చేవూరి విజయ మోహన్ రెడ్డి,గూడూరు శ్రీనివాస్ రెడ్డి, పడియాల శ్రీహరి, కావేరిపెంచల్ రెడ్డి, మనుబోలు యుగంధర్ రెడ్డి, సురేష్ రెడ్డి, రూపేష్ రెడ్డి, గుండాల ఉదయ్ కుమార్, గోకుల్ కృష్ణ, కాంగ్ర నారాయణరెడ్డి, తాళ్లూరు శ్రీనివాసులు,సాయి,శ్రీనాదు, జమల్ల వాసు, వాసు, విష్ణు సునీలు, పోతిరెడ్డి మధురెడ్డి, యోగూరి భరత్ రెడ్డి, శశి రెడ్డి, దసిరెడ్డి అశోక్ రెడ్డి, పసుపులేటి ప్రసాద్, ఆత్మకూరు గోపాల్ రెడ్డి, రమేష్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, వెండోటి హరికృష్ణారెడ్డి, రామచంద్ర రెడ్డి,మాజీ కౌన్సిలర్లు షంషీర్, సుకన్య, అజిస్ ఖాన్, రఫీ, సజాద్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్‌కు వస్తూ తిరిగిరాని లోకాలకు

**- ఎండ వేడిమిని తాళలేక మర్గ మధ్యలో వృద్ధుడి మృతి**



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** పెన్షన్ కోసం వచ్చిన పండటాకు నేలరాలింది. దీంతో స్థానిక పంచాయతీ పరిధిలోని పద్మ సరస్సు గిరిజన కాలనీలో విషాధం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. బుధవారం మామిడి తోటకు కాపలా ఉంటూ జీవనం సాగించే వృద్ధుడు గోపాలయ్య (70) అనే వృద్ధుడు మే 01 తేదీన తనకు రావలసిన పించను డబ్బుల కోసం గ్రామంలోకి వస్తు మార్గం మధ్యలో ఎండ వేడిమిని తాళలేక పడిపోవడంతో చుట్టుపక్కల మనుషుల సంచారం లేకపోవడంతో ఎవరు గుర్తించక ప్రాణాలను కోల్పోయారని మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే ఈ పాపం ఎవరిది అంటూ గ్రామస్తులు అధికార విపక్షాలలో ఎవరిని నిందించాలో తెలియక వారిలో వారే మదనపడుతూ వేదన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని , వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. సంఘటన స్థలానికి వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి చెల్లెలు ఇందిరా ప్రియదర్శిని, ఎంపీపీ లతా బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మ, మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి చిత్రపటాన్ని సన్నిధి వీధుల్లో ఊరేగించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు అధ్యక్ష సంఖ్యలో పాల్గొన్నారు.

## వైకాపాలోకి వలసలు



**ఎమ్మెల్యే బియ్యపు సమక్షంలో వైఎస్ఆర్ పార్టీలో చేరుతున్న తెలుగుదేశం కార్యకర్తలు**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** మండలంలోని గంగలపూడి, రేణిగుంట మండలం కృష్ణాపురం, శ్రీకాళహస్తి పట్టణం లోభావి ఎస్టి కాలనీకి చెందిన 64 తెలుగుదేశం పార్టీ కుటుంబాలు, యానాది సంఘం నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు చందమామల కోటయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో అరుణ,పి రజిని,రమాదేవి,వెంకటేశు, సుధీర్, కృష్ణయ్య, వెంకటేష్ చంగల్ రాయుడు, రవీంద్ర ఎన్ వెంకటేష్, శుభరత్న, గంగా గౌరి, సూరమ్మ, కంచక్క, లక్ష్మమ్మ తదితరులకు బియ్యపు మధుసూదన్ రెడ్డి వైయస్సార్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల అధ్యక్షుడు ఉన్నం వాసు నాయుడు, ఏర్పేడు మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, నియోజకవర్గ ఎస్టి సెల్ అధ్యక్షుడు చందమామల కోటయ్య,రూరల్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు నాగ ముంతల రమేష్, రేణిగుంట మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు అద్దూరి వెంకటసుబ్బయ్య, శ్రీకాళహస్తి టౌన్ ఎస్టి సెల్ అధ్యక్షుడు కలత్తూరు గుండయ్య, నాగరాజు, జై చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరణి గెలుపునకు ముమ్మర ప్రచారం

**- కొర్ల గుంటలో దాడికి దిగిన వైసిపి మహిళ కార్యకర్తలు**



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** తిరుపతి ఉమ్మడి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలుపు కోసం నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం మహిళ నేత కె. రాధాదేవి నగరంలోని షెలూన్ల షాపుల వద్ద ముమ్మర ప్రచారాలు నిర్వహించారు. అయితే కొర్లగుంట వద్ద వైసిపి మహిళా నేతలు చుట్టుముట్టి దాడికి దిగే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న రాధాదేవి అక్కడినుండి బయటపడి పక్క వీధిలో నీ షాపుల వద్ద ప్రచారం నిర్వహించి కరపత్రాలను అందజేశారు. ఆరనిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆమె నాయీ బ్రాహ్మణలకు, వారి కుటుంబ సభ్యులకు, యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు నాయి బ్రాహ్మణ సంఘం మహిళా నేతలు కార్యకర్తలు సభ్యులు ఉమ్మడి పార్టీ నేతలు మహిళలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి.. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేద్దాం

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం, కలవగుంట, కాలంపల్లి, రాజుగుంట, రేపల్లె, గొల్లపల్లి, వేలంపాడు గ్రామలలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ ఒక స్థిర నిర్ణయంతో ఉన్నారు. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీని ఇంటికి పంపించాలి. తెలుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారు. గత ఐదేళ్లుగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్న భావన ప్రజల్లో ఉంది. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి టిడిపిలోకి 300 కుటుంబాలు

**- రజకు సంఘాలు మద్దతు టిడిపికే**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ నియోజకవర్గ పరిధిలో వైసిపికి రోజుకు ఒక షాక్ కూటమి దెబ్బకి విలవిలలాడుతోంది. తిరుపతి వైసీపీకి నుంచి టిడిపిలోకి వలసలు బాట పట్టారు. వైసీపీ నుంచి 300 కుటుంబాలు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఏపీ రాష్ట్ర రజక జనసేవ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి మల్లెల నాగరాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ సమక్షంలో ఎన్డీఏ కూటమికి మద్దతుగా నవోదయ కాలనీ, చంద్రశేఖర్ రెడ్డి కాలనీకి చెందిన రజక సంఘం నాయకులు వినాయక వీరభద్ర స్వామి రజక సంఘం అధ్యక్షులు లింగయ్య జ్యోతిశ్వర్ కనకరాజులు లోకేష్ దాదాపు 50 మంది కుటుంబాలు, కుమ్మరితోపు శ్రీసాయిరాం రజక సంఘం సుబ్రహ్మణ్యం, మునిరత్నం, దేవరాజులు, రాధమ్మ, సుభాషిని ఆధ్వర్యంలో దాదాపు 50 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. కపిల్ తీర్థం శ్రీగణపతి వీరభద్ర రజక సంఘం రామయ్య శివ ఆధ్వర్యంలో సుమారు 100 కుటుంబాలు టిడిపిలో చేరారు. గురువారం పార్టీలో చేరిన వీరందరికీ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ లు తెలుగుదేశం పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుగుణమ్మ మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన ఉమ్మడి మేనిఫెస్టో సూపర్ సిక్స్‌లో బీసీ వర్గాలకు పెద్దపీట వేయడంతో వారందరూ తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు. ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో ఎన్డీఏ ప్రభుత్వం విజయం కావడంతో ప్రజలందరూ వలసలు బాట పడుతున్నారని చెప్పారు. వరప్రసాద్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వంతో సామాజిక న్యాయం జరుగుతుందన్న ఆలోచనతో ప్రజలందరూ తమకు బ్రహ్మ రథం పడుతున్నారని తెలిపారు. రజక సంఘం నాయకులు మల్లల నాగరాజు మాట్లాడుతూ చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, రజకులందరూ టిడిపి వెంట నడుస్తూ రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు భారీగా ఓట్లు వేసి గెలిపించి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బుల్లెట్ రమణ, వట్టికుంట శంకర్నారాయణ, రామ్మూర్తి రాయల్, కంద్ర లక్ష్మీపతి నాయుడు, వెంకటేష్, యశోద, అనిత, బిజెపి వరప్రసాద్, భారీగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అరాచక పాలనను చరమగీతం పాడాలి

**గూడూరురూరల్: మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అవినీతి అరాచక పాలనను అంతమందిం చాలంటే ఎన్ డి ఏ కూటమి అధికారంలోకి రావాలని బిజెపి నాయకులు నిర్వహించిన రోడ్ షోలో పేర్కొన్నారు. గురువారం గూడూరు టౌన్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా టౌన్ అధ్యక్షులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి రోడ్ షో చేపట్టారు.ఈ రోడ్ షో లోఎన్డీఏ బలపరిచిన తిరుపతి పార్లమెంటు సభ్యుడు వరప్రసాదరావు గుర్తు కమలం, ఎన్డీఏ బలపరిచిన గూడూరు అసెంబ్లీ ఎంఎల్ఏ అభ్యర్థి సునీల్ కుమార్ గుర్తు సైకిల్ మీద మీ పవిత్రమైన ఓటు వేసి గెలిపించవలసినదిగా కోరుతూ గడపగడపకు కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. ఎన్నికల ప్రచారంలో బిజెపి యువ నాయకుడు కె దయాకర్,టౌన్ ఓబీసీ అధ్యక్షులు కాటికాల సురేష్,టౌన్ ప్రధాన కార్యదర్శి ఈరిబోయన వెంకటేష్ యాదవ్ డాక్టర్ మహేష్, టౌన్ కార్యదర్శి వై చిట్టి, దిలీప్ , పి చంద్ర శేఖర్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి... జగనన్నని ముఖ్యమంత్రి చేయండి

**దొరవారిసత్రం మేజర్ న్యూస్ :** ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి, మన అభ్యర్థులను గెలిపించి జగనన్న ని ముఖ్యమంత్రిని చేయండి అంటూ చెంగాలమ్మ దేవస్థానం బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి ప్రచారం చేపట్టారు. గురువారం ఆయన తన సహచర పార్టీ నేతలతో కలిసి దొరవారి సత్రం మండలంలోని బూదూరు, తనియాలి పంచాయతీల్లో ప్రచారం సాగించారు. అభ్యర్థులైన ఎమ్మెల్యేగా కిలివేటి సంజీవయ్య, ఎంపీగా మద్దెల గురుమూర్తి గెలుపుకు మనందరం ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజాభివృద్ధికి ప్రవేశపెట్టిన ఎన్నికల ఎజెండా కరపత్రాలను ప్రతి ఓటరుకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ పంచాయతీల పార్టీ నాయకులు ఓడూరు రమణారెడ్డి, అక్కరపాకు సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, రమణయ్య, ఆనేపూడి భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆదరించండి - అభివృద్ధి చేస్తా : కూటమి అభ్యర్థి నెలవల విజయశ్రీ



**ఓజిలి మేజర్ న్యూస్:** ఈనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా సూళ్లూరుపేట నియోజకవర్గం అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆదరించి గెలిపిస్తే సూళ్లూరుపేట నియోజకవర్గం నెలవల విజయ్ శ్రీ తెలిపారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ఓజిలి మండలం మాచవరం, తిరుమలపూడి, కొత్త చెరువు గ్రామాలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం-జనసేన-బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి డా౹౹ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరముల తన అరాచక పాలనలో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి దోచుకోవడం దాచుకోవడమే ప్రాధాన్యతగా పాలన కొనసాగించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చరమగీతం పాడాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి డాక్టర్ పరస వెంకటరత్నం మాట్లాడుతూ రాష్ట్రంలో సహజ వనరులను దోచుకున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఇక ప్రజల ఆస్తులు మాత్రమే మిగిలి ఉన్నాయి అని వాటిని దోచుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిల్ ఆక్ట్ ను అమలు చేస్తున్నారని, జగన్ మోహన్ రెడ్డిని మరొకసారి గెలిపిస్తే మన భూములు కూడా మనకు మిగలవని హెచ్చరించారు. పరిపాలన చేతకాక వ్యవస్థలన్నిటిని ధ్వంసం చేస్తూ అరాచకాలను సృష్టిస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పరస వెంకటరత్నం కోరారు. కూటమి అభ్యర్థి ఎన్నికల ప్రచారానికి ప్రతి గ్రామంలో విశేష ఆదరణ లభిస్తుండడంతో తెలియజేసిన పార్టీ శ్రేణులు తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఉమ్మడి అభ్యర్థి నిలవలు విజయశ్రీ తో పాటు మాజీ మంత్రి పరసా వెంకటరత్నం ఓజిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జి విజయ్ కుమార్ నాయుడు మొదలగు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తంబిరెడ్డి కృష్ణారెడ్డికి నివాళులర్పించిన పలువురు నేతలు



**నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్:** విశ్రాంత కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ మేనేజర్,టిఎంఆర్ విద్యాసంస్థల అధినేత మనోహర్ రెడ్డి తండ్రి కృష్ణారెడ్డికి పలువురు నేతలు నివాళులర్పించారు.గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న తంబిరెడ్డి కృష్ణారెడ్డి బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు కన్నుమూశారు.సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య,మాజీ మంత్రి డాక్టర్ పరసా రత్నం,మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ ఏఎంసి చైర్మన్ శిరసనంభేటీ విజయభాస్కర్ రెడ్డి,ఎ ఎం సి చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, మాజీ ఎన్ డి సి సి బి డైరెక్టర్ కలికి మాధవరెడ్డి,టిడిపి నేత ఉగ్గుమూడు భాస్కర్ రెడ్డి, నవోదయ హైస్కూల్ కరస్పాండెంట్ పద్మనాభ రెడ్డి, విజన్ హై స్కూల్ కరస్పాండెంట్ సురేష్ రెడ్డి, పలువురు నాయకులు,అధికారులు నాయుడుపేట పట్టణంలోని మనోహర్ రెడ్డి నివాసానికి చేరుకుని కృష్ణారెడ్డి పార్థివ దేహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మనోహర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# పేదల పాలిట పెన్నిధి ఎస్సీవీ

**- నేడు పెద్దాయన పుట్టినరోజు వేడుకలు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు జన్మదినం వేడుకలు తిరుపతి, సూళ్లూరుపేట శ్రీకాళహస్తి, సత్యవేడు, వెంకటగిరి నియోజకవర్గాల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా జరగనున్నాయి. ఆ మేరకు ఆయన అభిమానులు ఏర్పాట్ల లో తలమునకలై ఉన్నారు. శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడును శ్రీకాళహస్తి ప్రజలు పెద్దాయనగా పిలుచుకుంటూ ఉంటారు. ఆయన దాతృత్వ గుణాన్ని చూసి కలియుగ దానకర్ణుడుగా అభివర్ణిస్తూ ఉంటారు. ఎముకలేని చేయి తీరుగా ఆయన శ్రీకాళహస్తి, సత్యవేడు, వెంకటగిరి నియోజకవర్గ ప్రజలకు చేసిన సామాజిక సేవలే అందుకు నిదర్శనం. 2004లో ఎమ్మెల్యేగా గెలిచిన ఎస్సీవీ నాయుడు శ్రీకాళహస్తి రాజకీయాల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని లిఖించుకున్నారు. ముఖ్యంగా ఆయన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా 40 వేల మంది పేదలకు సొంతింటి కల నెరవేర్చారు. శ్రీకాళహస్తి ప్రాంత వాసుల తాగు, సాగు నీటి సమస్యను తీర్చేందుకు ప్రతిష్టాత్మక ఎస్ఎస్ కెనాల్, మల్లెమడుగు, బాలాజీ రిజర్వాయర్ ప్రాజెక్టులు ఎస్సీవీ హయాంలోనే రూపుదిద్దుకున్నాయి. అంతేకాకుండా శ్రీకాళహస్తి- రేణిగుంట పట్టణాలకు తాగినీటి సమస్య తీర్చేందుకు రూ.65 కోట్ల వ్యయంతో ఈ రెండు పట్టణాల మధ్య పైపులైను వేయించారు. శ్రీకాళహస్తి పట్టణంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు రింగ్‌రోడ్డును నిర్మించారు. యానాదులకు ఉన్నత విద్య అందించడంలో భాగంగా కాలేజ్ ఆఫ్ ట్రైబల్ ఎక్సలెన్సీ కాలేజీని రాజీవ్ నగర్ వద్ద నెలకొల్పారు. తన ఐదేళ్ల పాలన లో ఒక్క అవినీతి మరక కూడా లేకుండా అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఆయన పనిచేసి ప్రజామన్నన పొందారు. అధికారం లో ఉన్నా లేకపోయినా ఎస్సీవన్నా అంటూ సాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరికీ ఆపన్న హస్త అందించి వారి ముఖాల్లో నువ్వులు నింపి పంపేవారు. వ్యాపారవేత్తగా, ఏ-1 కాంట్రాక్టర్ గా, స్టోన్ క్రషర్ అధినేతగా ఆయన ఈ మూడు నియోజకవర్గాల్లో గుడులు, బడుల నిర్మాణం కోసం హితోధి కంగా విరాళాలు అందించారు. ప్రస్తుతం టిడిపి పార్టీలో కీలక నేతగా వ్యవహరిస్తన్న ఎస్సివి నాయుడు రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం, నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయడం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు.

# ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి

**- దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా నాలుగు మాడవీధుల్లో 25,26 వార్డ్‌లో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవసానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు. వైయస్సార్సీపి నాయకులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైయస్సార్సీపి తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి గురుమూర్తి. శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు మైనంపాటి మస్తాన్, ధన, కళ్యాణ్, గుమ్మడి బాలకృష్ణయ్య, కొత్తపాటి ఈశ్వర్ రెడ్డి,కొండూరు నరసింహులు, పగడాల రాజు, కంట ఉదయ్ కుమార్, ,మొగరాల గణేష్, ఉత్తరాది శరణకుమార్, పీఎం చంద్ర,చిన్న అబ్బయ్య, తీగల చిన్న, పసల కుమార స్వామి, మాతయ్య, హరినాథ్ నాయుడు, చింతామణి పాండు, ఆవుల శ్రీనివాసులు, పులి రామచంద్రయ్య, పుట్టం రాజా ముదిరాజ్, శ్రీవారి సురేష్, వేలూరు రమేష్, గిరి ప్రసాద్ గౌడ్,ఈర్ల మాధవయ్య,శశి, గరికిపాటి చంద్ర,అస్లాం, వల్లం గోపి, బాల్ శెట్టి నరసింహులు, డిష్ రాజేంద్ర, చింతామణి యానాదయ్య,కుమార్,సుబ్బయ్య, జూమ్లేష, చిన్న,మనీ, షఫీ, నాని, రాజు, ప్రతాప్, సూరి, వెంకటాచలం, పవన్,శివ, చిన్నయ్య, ప్రసాద్, సుధీర్, ఈశ్వర్ సాయి, మనోజ్, వంశీకృష్ణ, వినోద్ కుమార్ పాల్గొన్నారు.



# పేదలందరికీ ఇంటిపట్టాలు అందజేస్తాం

**- బియ్యపు శ్రీవాణి**

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని రేణిగుంట పట్టణంలో బుగ్గ వీధిలో ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే సతీమణి బియ్యపు శ్రీవాణి. ఇంటింటికి వైకాపా అందించిన ఎన్నికల మేనిఫెస్టోను వివరిస్తూ చేపట్టిన కార్యక్రమంలో స్థానిక మహిళ తనకు గతంలో ఇళ్ల పట్టా మంజూరు చేయడం జరిగిందని పట్టా ఇచ్చారు కానీ స్థలం చూపించలేదని శ్రీవాణి దృష్టికి తీసుకెళ్లడంతో ఈసారి రాబోయేది జగనన్న ప్రభుత్వము ఈ ఘటన ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి తప్పనిసరిగా అర్హులైన లబ్ధిదారుల అందరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేసే బాధ్యత నాది అని హామీ ఇస్తూ ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట పంచాయతీ సర్పంచ్, నగేష్ ఉప సర్పంచ్ ఇర్ఫాన్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, ఎంపీపీ అత్తుర్ హరిప్రసాద్ రెడ్డి, మండల ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గెలుపే లక్ష్యంగా పోరాడుదాం

**మాజీ జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్ గీర్వాణి చంద్రప్రకాష్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** గెలుపే లక్ష్యంగా పోరాడాలని టీడీపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర ప్రకాష్ పేర్కొన్నారు. గురువారం చిత్తూరు రూరల్ మండలం ముత్తుకూరు, పాలూరు గ్రామపంచాయతీలో చంద్ర పకాష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం ఎన్నికల ప్రచార కార్యక్రమం తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ టిడిపి పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు తెలియజేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచితముగా ఇసుక, ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, తెలుగుదేశం ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం. వయోవృద్ధులకు 4000 రూపాయలు పెన్షన్ ఇస్తారని, ఇల్లు లేని వారికి గృహసదుపాయం కల్పిస్తామని, ప్రతి కుటుంబానికి బీమా సౌకర్యం 25 లక్షలు కల్పిస్తారని, మద్యంతో యువత పాడైపోతున్నారని అక్రమ గంజాయి అక్రమ మద్యాన్ని కట్టడి చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ చిత్తూరు నియోజకవర్గ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి అయినా గురజాల జగన్మోహన్ ఎంపీ అభ్యర్థి దగ్గు మల్ల ప్రసాద్ రావు కు రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషక్, మండల పార్టీ అధ్యక్షులు శశి కర్ బాబు, చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి ప్రతినిధి విజయ్ కుమార్, రాజు కుమార్, రాజా, గిరి, రాజు, బాబు, గురెస్, గ్రామ కమిటీ అధ్యక్షులు చిట్టిబాబు నాయుడు, మై కేల్, ప్రిన్స్, కానీక్ రాజ్, కార్తీక్, గాంధీ, షాద్రక్, మోహన్ నాయుడు, బాబూ నాయుడు, రాజ, నాయగం, జనసేన తెలుగుదేశం బి జే పి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎన్డీఏ ప్రభుత్వంలో క్రైస్తవులకు పెద్ద పీటం

**- హామీలు ఇచ్చి క్రైస్తవులను మోసం చేసిన వ్యక్తి సీఎం జగన్**

**- ప్రభుత్వం వచ్చిన వెంటనే కమ్యూనిటీ భవనం నిర్మిస్తాం : ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు హామీ**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో క్రైస్తవులను అన్ని విధాలుగా మోసం చేసి పాస్టర్స్‌కు గౌరవ వేతనం ఇస్తామని మాట తప్పిన వ్యక్తి సీఎం జగన్ అని, ఎన్డీఏ ప్రభుత్వం లో క్రైస్తవులకు పెద్దపీట వేస్తూ కమ్యూనిటీ భవనాన్ని నిర్మించి వారికి ప్రభుత్వంలో స్థానం కల్పిస్తామని తెలుగుదేశం...బిజేపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు హామి ఇచ్చారు. గురువారం ఓ ప్రైవేట్ హెూటల్లో క్రైస్తవుల ఆత్మీయ సమావేశం టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి కుమారమ్మ ఆధ్వర్యంలో జరిగింది. ఈ ఆత్మీయ సమావేశంలో మూడు వందల మంది పాస్టర్స్ భాగస్వామ్యులైయ్యారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, ఎంపి అభ్యర్థి వరప్రసాద్‌లు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. క్రైస్తవులకు ప్రత్యేకంగా స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి కుమారమ్మ కోరారు. అలాగే చర్చ్ లకు కాంపౌండ్ వాల్స్ నిర్మించాలని ఆమె సభ దృష్టికి తీసుకొచ్చారు.

ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ క్రైస్తవులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎటువంటి సహాయం చేయలేదన్నారు. పాస్టర్స్ కు గౌరవ వేతనం ఇస్తామని చెప్పిన జగన్మోహన్ రెడ్డి మాట నిలబెట్టుకోలేదని విమర్శించారు. తిరుపతిలో ఎవరైనా చర్చ్ నిర్మించేందుకు ముందుకు వస్తే తన వంతు సాయం చేస్తామని మాట ఇచ్చారు. తిరుపతిలో క్రైస్థవులకు ప్రత్యేకంగా స్మశానవాటిక నిర్మిస్తామని తెలిపారు. క్రైస్థవుల సంక్షేమానికి ఎన్డీఏ కూటమి కట్టుబడి ఉంటుందని బిజేపి ఎంపి అభ్యర్థి వరప్రసాద్ చెప్పారు. క్రైస్థవులను సిఎం జగన్మోహన్ రెడ్డి ఓట్ బ్యాంక్ గానే చూశారని విమర్శించారు. మణిపూర్‌లో క్రైస్థవులపై దారుణమైన దాడులు జరిగితే ఖండించని పాపాత్ముడు జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. క్రైస్థవులకు అన్యాయం చేసిన జగన్మోహన్ రెడ్డిని ఈనెల 13వ తేది జరిగే ఎన్నికల్లో ఓడించి ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, పాస్టర్స్ స్టేట్ అసోషియోషిన్ ఉపాధ్యక్షుడు అరుల్ అరుసు, రాజేంద్ర, లూథరన్ చర్చ్ పాస్టర్ బెంజిమన్, క్రైస్తవులు పాల్గొన్నారు.



# ఉద్యోగాల కల్పనే ప్రధాన ధ్యేయం

**- ఎన్ఆర్ఐలు శ్రీనివాసరెడ్డి, ఉపేంద్ర కుమార్ రెడ్డి**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నిరుద్యోగ సమస్యను రూపుమాపి, ఉద్యోగాల కల్పనే తమ ధ్యేయంగా చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పలు కంపెనీలను స్థాపించనున్నట్లు ఎన్నారైలు వంగిమళ్ళ శ్రీనివాసరెడ్డి, ఉపేంద్ర కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మధ్యాహ్నం స్థానిక కొంగారెడ్డిపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి ఎంసి విజయానందరెడ్డితో కలిసి వారు విలేకరులతో మాట్లాడారు. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు వివిధ కారణాలతో ఐటీ కంపెనీలు బెంగళూరు, చెన్నై, హైదరాబాదు వంటి మహానగరాలకు తరలిపోయేవన్నారు. అయితే గత ఐదేళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న కీలక నిర్ణయాలు, ప్రోత్సాహకాల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ కంపెనీలు ఏర్పాటు చేసేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు అధిక సంఖ్యలో ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 30 వేల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా తాము కంపెనీలు స్థాపించేందుకు ముందుకు వచ్చినట్లు పేర్కొన్నారు. ఎన్నికల ముగిసిన వెంటనే పలు అయితే కంపె నీల ఏర్పాటు పనులను ప్రార భిస్తామని వారు వివరిం చారు.



# మోదీ పర్యటనను విజయవంతం చేయండి

**సమన్వయ సమావేశంలో కూటమి నేతలు వెల్లడి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రంలో మూడు బహిరంగ సభలు నిర్వహిస్తున్నారని, రాష్ట్ర పర్యటనకు ఇచ్చేసే మోడీ పర్యటనను విజయవంతం చేయాలని కూటమినేతలు పిలుపునిచ్చారు. గురువారం జనసేన బిజెపి టిడిపి టిడిపి ముఖ్య నాయకులతో నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ పర్యటనకు సంబంధించి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జనసేన పిఏసి సభ్యులు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ హరిప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్లో ప్రధాని మోడీ పర్యటనలో పీలేరు అనకాపల్లి రాజమండ్రి నగరాల్లో భారీ బహిరంగ సభలు ఉంటాయని, అలాగే విజయవాడలో రోడ్ షో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పర్యటనకు కూటమి నాయకుల సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకొని మోడీ



పర్యటన విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తాతంశెట్టి నాగేంద్ర, టీడీపీ వర్ల రామయ్య, సృజన చౌదరి, విజయవాడ నుంచి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విధ్వంస పాలనకు చరమగీతం పాడుదాం

**గురజాల ప్రతిమ**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో విధ్వంస పాలనకు చరమగీతం పాడాలని గురజాల ప్రతిమ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం నగరంలోని 11వ డివిజన్ పరిధిలోని లక్ష్మినగర్, భరత్ నగర్, జోగల్ కాలని, నలప్పనాయుడు కండ్రిగ, చెన్నమ్మగుడిపల్లి, జీకే పురం, బండపల్లి, వేవనపల్లి, ఎల్ బి పురం, చెరువుముందరవూరు గ్రామాల్లో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి గురజాల ప్రతిమ, స్థానిక కార్పొరేటర్ జయలక్ష్మితో కలిసి ప్రజాగళం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మన ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే తెలుగు దేశం పార్టీకి ఓట్లేసి గెలిపించాలని కోరారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, ఉమ్మడి ఎంపీ అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాదరావులకు సైకిల్ గుర్తుపై అమూల్యమైన ఓట్లను వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నాగరాజు నాయుడు, నేతలు శేషాద్రి నాయుడు, మురగ, సుబ్బు, చలపతి, గిరి నాయుడు, సుధాకర్ నాయుడు, కృష్ణమూర్తి, సీడీ బాబు, దినదయాల్, సూరి, జగన్నాథం, వెంకటేష్, హరి ఉమ్మడి పార్టీల నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అనుపల్లిలో జోరుగా టీడీపీ ప్రచారం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) గెలుపు కోసం. రామచంద్రాపురం మండలం, అనుపల్లి, గోకులాపురం, పోలింగ్ కేంద్రాల పరిధిలో స్థానిక టిడిపి నాయకులు ఇంటింటి ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. బుధవారం అనుపల్లి గ్రామంలో సూపర్ సిక్స్ పథకాలు, టిడిపి మేనిఫెస్టో, బాబు షూరిటీ.... భవిష్యత్తు గ్యారెంటీలపై ప్రస్తుత ప్రచారం చేశారు. మే 13న జరిగే ఎన్నికలలో పోలింగ్ కేంద్రానికి వెళ్ళినప్పుడు రెండవ సీరియల్ నెంబర్ నందు సైకిల్ గుర్తుకు ఎదురుగా ఉన్న బటన్ నొక్కి ఓటు వేయాలన్నారు. తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, మహిళలకు ప్రతినెల 1500 రూపాయలు అందజేయడం జరుగుతుందని ఓటర్లకు వివరించారు. తెలుగుదేశం పార్టీ తోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు. రూపు రాయల్, బొడ్డు సోము రాయల్, మాజీ ఎంపీపీ బిందు మాధవి, దేవరాజులు



రాయల్, మధుసూదన్ రాయల్, బొడ్డు రవికుమార్ రాయల్, సోమశేఖర్ శెట్టి, విజయ్ కుమార్ రెడ్డి, కృష్ణమూర్తి శెట్టి, బాబు, అప్పటి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రంలో జగనన్న ప్రభంజనం తథ్యం

**- టీడీపీ మేనిఫెస్టో అమలు చేయాలంటే..**
**ఇండియా బడ్జెట్ మించి నిధులు కావాలి**
**- తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి**
**చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెల్లడి**
**- చంద్రబాబుకు కుప్పంలో భంగపాటు తప్పదు**
**: చిత్తూరు ఎంపీ రెడ్డప్ప**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో సీఎం జగనన్న ప్రభంజనం తథ్యమని.. వైసిపి ప్రభుత్వానికి ప్రజలు తిరిగి పట్టం కట్టనున్నారని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం చంద్రగిరి 3, 4, 5 సెగ్మెంట్‌లలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మన ఊరికి– మన మోహిత్ కార్యక్రమం చేపట్టారు. ఎంపీ అభ్యర్థి రెడ్డప్పతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. అమలు చేయగలిగిన హామీలను మాత్రమే ప్రజలకు చెప్పగలిగే దమ్ము, ధైర్యం సీఎం జగనన్న సొంతం అన్నారు. టిడిపి మేనిఫెస్టో అమలు చేయాలంటే ఇండియా బడ్జెట్ మించి నిధులు కావాల్సి ఉంటుందని ఎద్దేవా చేశారు. అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టేందుకు హామీలను గుప్పిస్తున్నారని, ప్రజలు మోసపోవద్దని హితవు పలికారు. ప్రజల కష్టం కాలంలో, చక్కటి పరిపాలన కొనసాగించిన వారికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మేనిఫెస్టో పట్ల కూటమిగా జత కట్టిన బీజేపీ సైతం వారిని నమ్మడం లేదన్నారు. అందుకనే బీజేపీ అధినాయకుల ఫొటోలు ముద్రించొద్దని చెప్పారంటే.. బాబు చిత్తశుద్ధి ఏపాటిదో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఓటమి భయంతో చంద్రగిరి ప్రతిపక్ష పార్టీ వారు ఏమి మాట్లాడుతున్నారో.. వారికే అర్థం కావడం లేదు. జనాభా కంటే ఓటర్లు ఎక్కువగా ఉన్నారని ప్రతిపక్షాలు చెబుతుండటం విడ్డూరంగా ఉందన్నారు. ఎప్పుడైనా నియోజకవర్గంలో ఉంటే జనాభా, ఓటర్ల వివరాలు తెలుస్తాయన్నారు. ఇలాంటి అర్థరహిత మాటలకు స్పందించాల్సిన అవసరం లేదన్నారు. ఎంపీ రెడ్డప్ప మాట్లాడుతూ.. సీఎం జగన్మోహన్ రెడ్డి తరువాత చంద్రగిరి నియోజకవర్గాన్ని ఆ స్థాయిలో అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి దక్కుతుందన్నారు. సొంత ఊరు చంద్రగిరి వదిలి.. కుప్పంకు వెళ్ళిన చంద్రబాబు నాయుడుకు భంగపాటు తప్పదన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాకర్షక పథకాలతో బీసీలు వైసిపి వైపు ఉన్నారని తెలిపారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు, యువకుడు, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



# జగన్ సైకో.. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు...

**(మొదటి పేజీ తరువాయి...)**

లోకేష్ పేర్కొన్నారు.ఇద్దరు తిరుమల కొండ ఎక్కండి ఎవరు ముందు వెళ్తారు చూద్దాము ఎవరి మునలి వాడు తెలుస్తుందని నారా లోకేష్ తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో నెంబర్ వన్‌గా ఉండేదని చెప్పారు. రాష్ట్రానికి పరిశ్రమలు రావడం సాంకేతికంగా అభివృద్ధి చెందడం వంటి ఎన్నో రంగాల్లో రాష్ట్రం నెంబర్‌వన్‌గా ఉండేదని చెప్పారు. అయితే ఇప్పుడు కూడా, జగన్ ప్రభుత్వంలో రాష్ట్రం గంజాయి విక్రయాలు, ఎర్రచందనం అక్రమ రవాణా, మద్యం అమ్మకాల్లో నెంబర్ 1గా ఉందని ఎద్దేవా చేశారు.టీడీపీ ప్రభుత్వంలో అనేక మంది కి ఉపాధి కల్పించిందని చెప్పారు.

**పాపాల పెద్దిరెడ్డి..**

చిత్తూరు జిల్లాలో పాపాల పెద్దిరెడ్డి ఉన్నారని, ఆయనకు తగిన విధంగా ప్రజలు ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని నారా లోకేష్ కోరారు. ఇటీవల సోషల్ మీడియాలో పుంగనూరు నియోజకవర్గంలో ప్రకాష్ అనే వ్యక్తి పాపాల పెద్దిరెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడం తో ,ప్రకాష్ ను హత్య చేశారని నారా లోకేష్ తెలిపారు. అటువంటి పాపాలపై పెద్దిరెడ్డికి మే 13 చిత్తూరు జిల్లా ప్రజలు పాపల పెద్ది రెడ్డి కి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని కోరారు.

**చంద్రగిరి.... చెవిరెడ్డి...చెవిలో పువ్వు**
**మన చంద్రగిరి ఎంఎల్‌ఏ గురించి చెప్పాలంటే ఏమి లేదు**



మూడు C C Cలు అంటే చంద్రగిరి చెవి రెడ్డి చెవిలో పువ్వు అని నారా లోకేష్ పేర్కొన్నారు. చెవి రెడ్డి పని ఐపోయంది అది తెలిసి వెళ్ళిపోయాడు అందు కోసం వాచ్‌లు, కుక్కర్ లు,ఇప్పుడు జూనియర్ చెవిరెడ్డి ను పెట్టాడని ఆయన వివరించారు.చంద్రగిరి ప్రజలు ఈ సారి చెవిరెడ్డి కుటుంబం ను నమ్మకండి మీరు ఆ కుటుబం కు రెండు సార్లు అవకాశం ఇచ్చారు. ఈ సారి నమ్మకండి నాని ను గెలిపించండి. చంద్రగిరి అభివృద్ధిని చేసే బాధ్యత నేను తీసుకుంటానని ఆయన తెలిపారు.

**మొదటి సంతకం మెగా డీఎస్సీ నిర్వహణపై..**

తెలుగు దేశం పార్టీ జనసేన భారతీయ జనతా పార్టీ ఉమ్మడిగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, మొదటి సంతకాన్ని మెగా డీఎస్సీ నిర్వహణకు చంద్రబాబు నాయుడు చేస్తారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు తెలిపారు. యువగళం హలో లోకేష్ కార్యక్రమంలో పాల్గొన్న నారా లోకేష్ మాట్లాడుతూ. నిరుద్యోగ యువత కోసం ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా మెగా డీఎస్సీ ఏర్పాటు చేసి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. అనేక పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొని వస్తామని చెప్పారు. ఐదు సంవత్సరాల లోపు 20 లక్షల ఉద్యోగాలను యువతకు అందిస్తామని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ను విడుదల చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇప్పటివరకు గత ఐదు సంవత్సరాలుగా ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ను విడుదల చేయకుండా యువతను మోసం చేశారని ఆయన ఆరోపించారు. ఎన్డీఏ ప్రభుత్వం రాగానే యువతకు నిరుద్యోగ భృతి కూడా కల్పిస్తామని చెప్పారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ఆయన సభలో ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో ప్రభుత్వం 13 వేల లక్షల రూపాయలతో రోడ్లు మరమ్మతులు చేశామని చెబుతుందని , ఒక రోడ్డు పని కూడా శుభ్రంగా చేయలేదని ఆయన విమర్శలు చేశారు.

**రాయలసీమలో ప్రత్యేకంగా అభివృద్ధి పనులు..**

యువగళం పాదయాత్రలో తాను రాయలసీమలోని అన్ని జిల్లాల్లో పర్యటించానని సమస్యలన్నీ చూడడం జరిగిందని నారా లోకేష్ చెప్పారు. రాయలసీమలో ఉండే అన్ని సమస్యలను పరిష్కరించి, రాయలసీమను అభివృద్ధి చేసేందుకు అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేస్తామని ఆయన వివరించారు. పాడి రైతులకు పూర్వ వైభవం తీసుకుని వస్తానని చెప్పారు. కర్నూలులో రెండు ప్రాజెక్టులను రూపొంది స్తామని తెలిపారు. హలో లోకేష్ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు యువత అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు చెప్పారు.

**తుమ్మలగుంటలో చెరువుకు పూర్వ వైభవం తీసుకుని వస్తారా... ఓ యువకుడు ప్రశ్న....**

తిరుపతి రూరల్ మండలం ఎమ్మెల్యే స్వగ్రామమైన తుమ్మలగుంటలో ఉన్న చెరువును ప్లే గ్రౌండ్ గా ఎమ్మెల్యే భాస్కర్ రెడ్డి మార్పు చేసి కట్టడాలు నిర్మించాలని, ఈ చెరువును పూర్వ వైభవం తీసుకొని వస్తారా అని తాను చెవిరెడ్డి బామ్మర్ది చెప్పి యువకుడు ప్రశ్నించారు. స్పందించిన నారా లోకేష్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన వెంటనే రికార్డులను పరిశీలించి ఎలా ఉంటే అలా చేస్తానని ఆ యువకుడికి హామీ ఇచ్చాడు.

**ప్రత్యేకంగా చంద్రగిరిని అభివృద్ధి చేస్తా...**

ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని, చంద్రగిరి ప్రత్యేకం గా అభివృద్ధి చేస్తానంటూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా పులివర్తి నానిని ఎంపీగా ప్రసాద్ రావు ను గెలిపించాలని ఆయన కోరారు. చంద్రగిరి ప్రాంతంలో అనేక పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుని యువతకు ఉపాధి కల్పిస్తామని నారా లోకేష్ తెలిపారు.

# పింఛన్ కోసం పాట్లు


ఇండియన్ బ్యాంక్ ఎదుట బారులు తీరిన పింఛనుదారులు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మే నెల లో తీసుకోవలసిన వివిధ రకాల పింఛన్ల కోసం పింఛనుదారులు పడ రాని పాట్లు పడుతు న్నారు. మే ఒకటో తేదీ నుండి పిన్చిన దారు లకు బ్యాంకుల్లో వారి వారి ఖాతాల్లో జమ చే యనున్నట్లు అధికా రులు వెల్లడించారు. గురువారం పింఛను దారులు మం డుటెండలను లెక్కచేయ కుండా పింఛన్ తీసుకోవాలన్న తపనతో తమ పరిధిలో ఉన్న బ్యాంకులకు చేరుకు న్నారు. పింఛన్ బుక్కును బ్యాంకు సిబ్బం దికి చూపించగా కొంతమందికి బ్యాంకుల్లో జమ కాలేదని, సచివాలయం సిబ్బందిని ఆశ్రయించాలని చెప్పి పంపడంతో కొంతమంది ఎండల్లో వెను తిరిగాను. బ్యాంకులో జమైన వృద్ధులకు డబ్బులు చెల్లించ డానికి ఆధార్ కార్డును తీసుకొని రావాలని కొంతమంది తెలియజేయడంతో నిరాశగా వెళ్లిపోయారు. కొంతమందికి వేలిముద్రలు పడకపోవడంతో పడరాని పాట్లు పడవలసి వచ్చిందని పలువురు వృద్ధులు బ్యాంకుల వద్ద ఆవేదనలను వెల్లబుచ్చారు. మండలంలోని వెదురు కుప్పం ఇండియన్ బ్యాంక్ పింఛనుదారులతో కీటకటలాడింది. రద్దీ కారణంగా లావా దేవీలు సైతం స్తంభించిపోయినట్లు పలువురు తెలిపారు. ఇండియన్ బ్యాంక్ ఎదుట క్యూ కట్టడంతో పలువురు వృద్ధులు ఇబ్బందులకు గురయ్యారు. ఉక్క పోత ఎండలతో వృద్ధులు తల్లడిల్లిపోయారు.

# వైసీపీకి చరమగీతం పాడుదాం

- ఎన్డీఏ కూటమితో ఏపీ పునర్నిర్మాణం
- బీజేపీ కార్నర్ సమావేశంలో భానుప్రకాశ్‌రెడ్డి పిలుపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని సర్వనాశనం చేసిన వైసిపి పాలనకు చమర గీతం పాడి ఇంటికి సాగనంపి ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతో ఏపీ పునర్నిర్మాణం చేసుకుందామని బిజెపి అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం ఎస్ వి హై స్కూల్ గ్రౌండ్ వద్ద బిజెపి కార్నర్ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భాను ప్రకాష రెడ్డి విచ్చేసి మాట్లాడారు. వైసిపి ఐదేళ్ల పాలనలో చేసిన అవినీతి అక్రమాలు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసి రాష్ట్ర అభివృద్ధికి మరోసారి మోడీకి భాగస్వామ్యం కల్పించి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని కోరారు. వైసిపి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో సర్వనాశనం చేసి దోచుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే ఏపీ పునర్నిర్మాణం సాధ్యమని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ వరప్రసాద్ కి కమలం గుర్తుపై ఓటు వేసి, జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులకు గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్లో కూటమి నాయకులతో కలిసి ప్రచారం చేస్తూ ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, పార్లమెంట్ అధికార ప్రతినిధి పొనగంటి భాస్కర్, కాన్నార్ మీటింగ్స్ ఇన్చార్జి బాల భాస్కర్, కో ఇంచార్జ్ పార్థసారథి, తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ, బిజెపి వెస్ట్ మండల అధ్యక్షులు సుబ్బు యాదవ్, బిజెపి నాయకులు , నాదముని, కొండేటి ప్రేమ కుమార్, గంధం వెంకట ముని, దయా, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న ఎన్డీఏ కూటమి నేతలు

# ఏపీఆర్ సెట్ నిర్వహణ పారదర్శకం



- పీహెచ్‌డీ కోర్సులో ప్రవేశానికి ఏపీఆర్ సెట్ పరీక్షలు ప్రారంభం
- 17 కేంద్రాలలో పరీక్షలకు 10 వేలకు పైచిలుకు అభ్యర్థులు హాజరు
- ప్రశ్నా పత్రం కోడ్‌ను ఆవిష్కరించిన వీసీ ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

పీహెచ్ డీ కోర్సులో ప్రవేశానికి రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో ఏపీ ఆర్ సెట్ 2023-24 పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలు నిర్వహణకు ఏపీ ప్రభు త్వం ఎస్వీ యూనివర్సిటీకి బాధితులు అప్పగించింది. ఏపీ ఆర్ సెట్ పరీక్షలకు కన్వీనర్‌గా ఎస్వీయూ ఫిజిక్స్ విభాగ ప్రొఫెసర్ బి.దేవ ప్రసాద రాజు వ్యవహ రిస్తున్నారు. రాష్ట్రంలోని 17 కేంద్రాల్లో 10 వేల మందికి పైచిలుకు అభ్యర్థులు హాజరుకానున్నారు. ఏపీ ఆర్ సెట్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్న పత్రం కోడ్ ను ఎస్వీ యూనివర్సిటీ ఉపకులపతి, ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బుధవారం విడుదల చేసి మీడియాతో మాట్లాడారు. ఏపీ ఆర్ సెట్ పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించడం అభినంద నీయమన్నారు. ఏపీ ఆర్ సెట్ దరఖాస్తుల స్వీకరణ, ప్రశ్నా పత్రాల రూపకల్పన, హాల్ టికెట్ల జారీ, పరీక్షా కేంద్రాల ఏర్పాటు, పరీక్షా కేంద్రాల్లో సదుపాయాలు చాలా ప్రా మాణికంగా ఉన్నాయని కితాబిచ్చారు. ఎలాంటి తప్పిదాలకు చోటు లేకుండా ప్రతిష్టాత్మకంగా ఏపీ ఆర్ సెట్ -2023-24 ను నిర్వహణలో కీలక భూమిక పోషించిన కన్వీనర్ ప్రొఫెసర్ దేవప్రసాదరాజు కృషిని ప్రశంసించారు. ఎస్వీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ.. పరిశోధన కోర్సు పీహెచ్.డీలో ప్రవేశానికి ఏపీ ఆర్ సెట్ నిర్వహణ చేపడుతున్నట్లు తెలిపారు ఎంతో నమ్మకంతో రాష్ట్ర ప్రభుత్వం ఎస్వీ యూనివర్సిటీకి ఏపీ ఆర్ సెట్ నిర్వహణ బాధ్యతలను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ ఆర్ సెట్ ను విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వామ్యం వహించిన వారందరినీ ప్రత్యేకంగా అభినందించారు. ఏపీ రీసెట్ -2023-24 కన్వీనర్ ప్రొఫెసర్ బి. దేవప్రసాదరాజు మాట్లాడుతూ.. హైదరాబాదుతో పాటు రాష్ట్రం లోని ఎంపిక చేసిన 17 కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు తెలి పారు. 85 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్టు చెప్పారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పరీక్షా కేంద్రాల వద్ద అన్ని సదుపాయాలతో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, వైద్య సిబ్బందిని ఏర్పాటుచేసి అందుబాటులో ఉంచా మన్నారు. ఈ నెల 20వ ఫలితాలు విడుదల చేయనున్నట్లు తెలిపారు. జూన్‌లో అడ్మిషన్లు చేపడతామని వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ విజయ భాస్కర్ రావు, ప్రొఫెసర్ హేమ, ప్రొఫెసర్ కుసుమ హరినాథ్ పాల్గొన్నారు.

# హస్తం గుర్తుకు ఓటెయ్యండి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు డాక్టర్. ఎస్. బత్తైయ్య నాయుడు 17, 18, 19 వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు హస్తం గుర్తుపై ఓటులు వేసి గెలిపించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అనేక హామీలను అక్కడున్న ప్రజలకు వివరించడం జరిగింది. ఇండియా కూటమి రాబోయే సార్వత్రిక ఎన్నికలలో అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్కు ప్రత్యేక హెూదా కల్పిస్తామని రాహుల్ గాంధీ అనేక సార్లు హామీ ఇవ్వడం జరిగింది, రైతులు కనీస మద్దతు ధరను ప్రకటిస్తామని,ఉపాధి హామీ పథకం లో రోజు వారి వేతనాన్ని రైతు కూలీలకు 400 రూపాయలు పెంచడం జరుగుతున్నదని, మహాలక్ష్మి పథకం కింద పేద కుటుంబ మహిళ లకు ఏడాదికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని, ఇంకా అనేక హామీలతో మేనిఫెస్టోలు పొంది పరిచారని కావున రాబోయే మే 13 వ తారీకున జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమికి మంచి మెజారిటీ తెప్పించాలని తద్వారా రాహుల్ గాంధీ నాయకత్వంలో కులం, మతం, భాష తదితంశాలకు అతీతంగా పేద, బడుగు, బలహీన ,దళిత వర్గాలకు ఆదుకుంటారని తద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తారని కాబట్టి ప్రజలందరూ కూడా కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఎపి.సి.సి జనరల్ సెక్రటరీ డాక్టర్. ఎస్. బత్తైయ్య నాయుడు అభ్యర్థించారు.


కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బత్తయ్య నాయుడు

# అన్న కోసం తమ్ముడు ముమ్మర ప్రచారం


ఐటీ ఉద్యోగులతో కలిసి ప్రచారాన్ని నిర్వహిస్తున్న నిధి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరు టిడిపి అభ్యర్థి డాక్టర్ వి ఎం థామస్ విజయం కోసం తమ్ముడు నిధి ముమ్మర ప్రచారాన్ని చేపట్టారు. గురువారం మండ లంలోని అగ్గి చేనుపల్లి పంచాయతీలో ఎన్నారై, సాఫ్ట్వేర్ ఇంజనీర్లతో కలిసి ప్రచా రం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం యువ తకు అండగా నిలుస్తుందని, యువకులందరూ ఏకతాటిపై నిలబడి తెలుగు దేశం పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కల్పించే బాధ్యతను తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని ఆయన అన్నారు. ప్రజలు తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. చిన్నారుల సైతం తెలుగుదేశం పార్టీని ఆదరిస్తున్నారని ఆయన అన్నారు. కార్య క్రమంలో ఐటి ఉద్యోగులు బండి విష్ణువర్ధన్ రెడ్డి, అబ్దుల్ రెడ్డి పాల్గొన్నారు.

# బొజ్జల సుధీర్ రెడ్డిని గెలిపించండి

- ఎంజీ రెడ్డి బృందం



**రేణిగుంట, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం టిడిపి బిజెపి జనసేన కూటమి అభ్యర్థి అయిన టువంటి బొజ్జల సుధీర్ రెడ్డి గెలుపు కొరకు ఇంటిం టి ప్రచారం చేపట్టిన రేణిగుంట పంచాయతీ వార్డు సభ్యులు ఎంజిరెడ్డి. గురు వారం రేణిగుంట పంచాయితీ పాంచాలనగర్ 158 వార్డులో తెలుగుదేశం పార్టీ అందించబోయే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కర పత్రాలు పంచుతూ విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంజిరెడ్డి బృందం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రేణిగుంట గ్రామపంచాయతీ మం డలం చంద్రబాబు సారధ్యంలో బొజ్జల సుధీర్ రెడ్డి నేతృత్వంలో పంచాయతీ మరింత అభివృద్ధి పదంలో సాగుతుందని వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధి కారంలోకి రాగానే స్వయంగా ప్రజా సమస్యలపై పరిష్కారం చూపి పంచా యతీ ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జ్యోతి నారాయణ రెడ్డి సంఘం అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి నరసిం హులు గంగమ్మ గుడి చైర్మన్ సోలా మల్లికార్జున్ రెడ్డి, సాగర్ టిడిపి నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**పెనుమూరు, మేజర్ న్యూస్:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పెనుమూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య వైద్య కార్యాలయం ఆవరణలో గురువారం చలివేంద్ర కేంద్రాన్ని స్థానిక మండల వైద్యాధికారి గీతా కుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్తూరు లైన్ క్లబ్స్ ఆఫ్ గోల్డ్ అధ్యక్షుడు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.వి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గంగాధర్ నెల్లూరు, పెనుమూరు, తూగుండ్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద చలివేంద్ర శిబిరాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. త్వరలో తమ సొసైటీ ద్వారా పెనుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మెడిసిన్ స్టాక్ రూమ్, క్లినిక్ సెంటరు, ఏర్పాటు చేయనుంటే తెలిపారు. అలాగే రామకృష్ణాపురం పంచాయతీ సచివాలయం వద్ద మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధి కారులు సంధ్య, శ్రీధర్, రాజ శేఖర్ రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గంగాధర్ నెల్లూరు చైర్మన్ పాపిరెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ చిరంజీవి, రామ కృష్ణాపురం సర్పంచ్ దూది వెంకటేష్, కే త్యాగ రాజులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మండల వైద్యాధికారిణి గీత కుమారి

## ఘనంగా ఆంజనేయులు పుట్టినరోజు వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టీటీడీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో టిటిడి జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు ఆంజనేయులు పుట్టిన రోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అందులో శరణాలయంలో ఏర్పాటుచేసిన భారీ కేకును జెసి నాయకులతో కలిసి కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు. అలాగే అందులకు అల్పాహారం ఏర్పాటు చేసి వారికి పంపిణీ చేశారు. ఆంజనేయులు మాట్లాడుతూ తన పుట్టిన రోజును అంధుల శరణాలయంలో జరుపుకోవడం సంతోషంగా వుందని, ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాన్ని చేపట్టి అందు పిల్లలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఉద్యోగులు, జేఏసి అసోసియేషన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



## గాలివానకు ఇల్లు ధ్వంసం

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం బలిజపల్లి బిసి కాలనీలో గురువారం వచ్చిన విపరీతమైన గాలివాన వలన వి.మీనా అనే మహిళ రేకుల ఇల్లు పూర్తిగా ధ్వంసం అయినది. ఇంటి పైకప్పుకు వేసిన రేకులు గాలికి ఎగిరి మొత్తం రేకులు ధ్వంసం అయినది. ఈ సందర్భంగా బాధిత మహిళ మాట్లాడుతూ మేము కూలి చేసుకుని బ్రతికే వారమని ఇలా గాలి వాన వలన సుమారు రూ.50వేలు ఆస్తి నష్టం కలిగిందని లోబోధిబోమన్నారు.కావున ప్రభుత్వ అధికారులు నష్టాన్ని అంచనా వేసి మాకు న్యాయం చేయాలని కోరారు.



## దేవరెద్దుకు ఘనంగా అంత్యక్రియలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని సత్యప్రమాణాలకు నిలయమైన రాజనాల బండ కు చెందిన ఊటూరు గ్రామానికి చెందిన దేవరెద్దు మృతి చెందినది. 2008వ సంవత్సరం సాంప్రదాయం ప్రకారం దేవరెద్దులను ఎంపిక చేశారు. పదహారు సంవత్సరాల పాటు రాజనాల బండ తిరునాళ్ళలో దేవరెద్దు పాల్గొన్నట్లు గ్రామస్తులు తెలిపారు.మరనించిన దేవరెద్దుకు హిందూ సాంప్రదాయ రీతిలో మేళ,తాళాల నడుమ ఊరేగింపుగా అంత్యక్రియలు నిర్వహించారు. ఈ వార్త చుట్టుప్రక్కల ప్రజలకు తెలియడంతో దేవరెద్దును చివరిచూపు చూడటానికి తండోప తండోలుగా ప్రజలు వచ్చి దేవరెద్దు అంత్యక్రియలో పాల్గొన్నారు.



## అంగేరి పుల్లయ్యకు మాతృ వియోగం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్యకు మాతృవియోగం కలిగింది. పుల్లయ్య మాతృమూర్తి అంగేరి లక్ష్మమ్మ (80) గురువారం తుది శ్వాస విడిచారు. లక్ష్మమ్మ గత కొంతకాలంగా వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలో రాజీవ్ నగర్ లోని పుల్లయ్య నివాసంలో తుది శ్వాస విడిచారు. లక్ష్మమ్మ మృతదేహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సాయి లక్ష్మి, జయచంద్ర, ఈశ్వరి, హరినాథ్, సుబ్రమణ్యం, గంధం మణి, పెనగడం గురవయ్య, సంక్రాంతి వెంకటయ్య, రాపూరు సుబ్రమణ్యం, వేణు, రాజా తదితర నేతలు నివాళి అర్పించారు. లక్ష్మమ్మ అంత్యక్రియల్లో పాలుపంచుకున్నారు.



## నారా లోకేష్ బాబును కలిసిన సింగంశెట్టి

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన టిడిపి ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబును గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా టిడిపి జనసేన బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని సుబ్బరామయ్యకు లోకేష్ బాబు సూచించారు. లోకేష్‌ను కలసిన వారిలో కొండ కేశవులు, నైనర్ శ్రీనివాసులు, ఎల్ఐసి సురేష్,తదితరులు ఉన్నారు.



## హస్తం గుర్తుకు ఓటెయ్యండి : రాజేష్ నాయుడు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** హలో గుడ్ మార్నింగ్ అంటూ శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు శ్రీకాళహస్తి ప్రజల్ని పలకరిస్తూ ప్రజలను ఆకట్టుకుంటూ ప్రచారం నిర్వహిస్తూ ఉన్నారు. ప్రచారంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి, న్యాయం చెయ్యలేని నాయకులు ఉంటే ఎంత పోతే ఎంత, అరాచక పాలన చూసి కూర్చోలేక, మార్పేలేని నియోజకవర్గాన్ని మరవలేక. వ్యవస్థలో మార్పు, విధానాల్లో మార్పు, రాజకీయమే మార్చే చేస్తానంటూ, మార్పు కోసమే నేనున్నాను ఇదే నా మొదటి అడుగు , వెను తిరుగను అంటూ ప్రజల ముందుకు వచ్చారు.ఆయన ప్రచారంలో నూతన శైలి ప్రదర్శించారు. హస్తం గుర్తు నెంబర్ 2పై బటన్ నొక్కి అత్యధిక మెజారిటీతో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.



## టీడీపీ జిల్లా కో-ఆర్డినేటర్లుగా సిఆర్ రాజన్, చంద్రప్రకాష్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అచ్చన్నాయుడు ఆదేశాల మేరకు రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి చిత్తూరు జిల్లా టిడిపి కో-ఆర్డినేటర్లుగా సిఆర్ రాజన్, చంద్రప్రకాష్ లను నియమించినట్లు మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు వెల్లడించారు. మంగళవారం మధ్యాహ్నం చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. నూతనంగా జిల్లా కోఆర్డినేటర్లుగా నియమితులైన చంద్రప్రకాష్, సిఆర్ రాజన్‌లు మాట్లాడుతూ తమ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్తూరు పార్లమెంటు పరిధిలో ఎంపీ స్థానంతో పాటు అని అసెంబ్లీ నియోజకవర్గాల్లో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకుంటామన్నారు. పార్టీలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు తమకు సహకరించాలని వారు కోరారు. అనంతరం టిడిపి జిల్లా కో ఆర్డినేటర్లను ఘనంగా



సన్మానించారు. ఈ సమావేశంలో టిడిపి ప్రధాన కార్యదర్శి కోదండ, జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, చిత్తూరు నగర మాజీ మేయర్ కటారి హేమలత, టిడిపి సీనియర్ నాయకులు సీఎంటి త్యాగరాజులు తదితరులు పాల్గొన్నారు.

## జాఫర్, జీలాని టీడీపీలో చేరిక

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు పట్టణానికి చెందిన జేఎఫ్‌టి మండి యజమాని, మాజీ సదర్ జాఫర్, లారీ వర్కర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జిలాని అలియాస్ జీలుభయ్ వారి అనుచరులు గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి అమర్నాథరెడ్డి సమక్షంలో వారు తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. గతంలో ముస్లిం మైనారిటీలకు తెలుగుదేశం ప్రభుత్వం చేసిన సంక్షేమం అభివృద్ధితో పాటు మైనారిటీల అంశంలో నిష్పక్షపాతంగా సేవలందించే అమర్నాథ్ రెడ్డి నాయకత్వంలో పనిచేయాలని పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. రానున్న రోజులలో మైనార్టీల అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆర్.వి. బాలాజీ, జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖాజాపీర్, కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడు, నాగరాజు, నదీమ్ పాల్గొన్నారు.



## అంగీరి లక్ష్మమ్మకు శ్రద్ధాంజలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి సిపిఎం నాయకుడు పుల్లయ్య మాతృమూర్తి స్వర్గస్తులయ్యారు. వారికి పూలమాలవేసి నివాళులర్పించి వాళ్ల కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని ఇచ్చిన పోతుగుంట గురవయ్య నాయుడు కుమారుడు శ్రీకాళహస్తి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ. సిపిఎం. సిపిఐ నాయకులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులంతా మా కుటుంబ సభ్యులే

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జర్నలిస్టులు అందరూ తమ కుటుంబ సభ్యులని, వారితో మా కుటుంబానికి విడదీయరాన్ని అనుబంధం ఉందని వైఎస్ఆర్సిపి చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే మీడియా స్పోర్ట్స్ 2024 నిర్వహణకు సహాయ సహకారాలు అందించేందుకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముందుకు వచ్చారు. ప్రెస్ క్లబ్ సెక్రటరీ బాలచంద్ర ఆధ్వర్యంలో గురువారం చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులంతా మా కుటుంబ సభ్యులు గానే భావిస్తామని చెప్పారు. తన తండ్రి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జర్నలిస్టుల సంక్షేమానికి, వారి కష్ట నష్టాల్లోనూ అండగా నిలబడడం తాను మొదటి నుంచి చూశానన్నారు. భవిష్యత్తులోనూ ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి తాము ముందు ఉంటామని చెప్పారు. ప్రెస్‌క్లబ్ సెక్రటరీ బాలచంద్ర మాట్లాడుతూ జర్నలిస్టుల పక్షపాతిగా చెవిరెడ్డి కుటుంబం ముద్ర వేసుకుంది అని అన్నారు. వారు చేసే ప్రతి కార్యక్రమంలోనూ తిరుపతి ప్రెస్ క్లబ్ సభ్యులను భాగస్వాములను చేస్తుంటారన్నారు. మీడియా స్పోర్ట్స్ నిర్వహణలో పెద్దన్న పాత్ర పోషించేందుకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముందుకు రావ డం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రవి, ప్రెస్ క్లబ్ మాజీ ఉపాధ్యక్షులు ప్రకాష్, ఈసీ మెంబర్ మహేష్, సునీల్, జర్నలిస్టు విజయ్, సోము, పరశురామ్ పాల్గొన్నారు.



# బీసీ అభ్యర్థికి ఒక్క అవకాశం ఇవ్వండి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి భర్త బ్రదర్ అనిల్ పలమనేరుకు విచ్చేశారు.ఆయనకు పలమనేరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బివిఎం శివశంకర్ ఘన స్వాగతం పలికారు. పలమనేరు నియోజకవర్గంలోని చర్చి ఫాదర్‌లతో సమావేశం నిర్వహించారు. ఏవిసి కన్వెన్షన్ హాల్ నందు విలేకర్ల సమావేశం పలమనేరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.శివశంకర్ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ చర్చిల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ తోడ్పడుతుందని హామీ ఇచ్చారు.గత టిడిపి, వైసిపి పాలనలో క్రైస్తవులు ఏమాత్రం అభివృద్ధి పథంలో నడవలేకపోయారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే క్రైస్తవులకు ముస్లింలకు రక్షణ కల్పించడమే కాకుండా వారికి తగిన తోడ్పాటును కాంగ్రెస్ పార్టీ అందిస్తుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. పలమనేరులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొన్న తాగునీటి సమస్యను శాశ్వతంగా దూరం చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా దేశంలో రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను అంతం చేయాలన్నారు. ఈ త్రిముఖ పోటీలోటిడిపిని చూశారు. వైసిపి ప్రభుత్వాన్ని చూశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక్క అవకాశం కల్పించాలని కోరారు. 2400



కోట్లు తీసుకొచ్చి అభివృద్ధి ఏమిటో చూపిస్తానన్నారు. 3 నెంబర్ చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంటయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఫైరోజ్, సుబ్రమణి, రవీంద్రారెడ్డి, దొరస్వామి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరణి శ్రీనివాసులు వెంటే మేమంతా

**- పగడాల బాలాజీ**

**- కాంగ్రెస్ నుంచి ఉమ్మడి జనసేనలోకి వలసలు**

తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్: తిరుపతి ఉమ్మడి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు వెంటే మేమంతా ఉన్నామని పగడాల బాలాజీ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి బాలాజీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నుం చి ఆయనతోపాటు 150 మంది కాంగ్రెస్ కార్యకర్తలు స్నేహి తులు శ్రేయోభిలాషులు ఉమ్మడి జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్య ర్థి ఆరని శ్రీనివాసులు ఆధ్వర్యంలో జనసేన కండువా కప్పు కున్నారు. నేటి నుండి ఆరని గెలుపుకు కృషి చేస్తామని పగ డాల బాలాజీ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో తనకు రాజ కీయ జీవిత మనుగడ లేకుండా పోయిందని కనీసం తన జాతికైనా కాస్త మేలు చేయాలని ఉద్దేశంతో జనసేన పార్టీలో చేరినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ నగర్ పర్సాల వీధి బొమ్మగుంట తదితర దాదాపు 50 డివిజన్ లోని స్నేహితులు ఆయన శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నారా లోకేష్ సమక్షంలో పలువురు వైకాపా నేతలు టీడీపీలో చేరిక



నారా లోకేష్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైకాపా నాయకులు

**చిత్తూరు అర్బన్, మేజర్న్యూస్:** తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ బాబు సమక్షంలో చిత్తూరు అర్బన్, గుడిపాల మండల పరిధిలోని పలువురు వైసిపి నాయకులు టిడిపిలో చేరారు. గురువారం చంద్రగిరి నియోజక వర్గంలో హలో లోకేష్ కార్యక్రమంలో భాగంగా చంద్రగిరికి విచ్చేసిన నారా లోకేష్‌బాబు సమక్షంలో వైసీపీలో క్రియాశీలకంగా ఉన్న పలువురు నేతలు ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, జిల్లా అధ్యక్షుడు సిఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గురజాల మహాదేవ సందీప్‌ల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. చిత్తూరు నగరానికి చెందిన ఎల్బీఐ లోకేష్ రెడ్డి, 1, 2, 5, 23 49, 50 డివిజన్లకు చెందిన పలువురు వైసిపి కీలక నేతలు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారు. గుడిపాల మండలానికి చెందిన జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి సి వాణి, గుడిపాల ఎంపీటీసీ, విప్ గోళ్ళ హరి ప్రసాద్ చౌదరి తన అనుచరులతో కలిసి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీని వీడిన వారిలో 3వ డివిజన్ కు చెందిన తిరుకుమరన్, ముత్తిరేవుల మాజీ సర్పంచ్ మురళీ, వైసిపి మాజీ జిల్లా యువత సభ్యులు వినోద్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రెడ్డప్ప రెడ్డి, 1వ డివిజన్ ప్రధాన కార్యదర్శి కిషోర్, ప్రవీణ్ రెడ్డి, నగర కమిటీ సభ్యులు పవన్, హరీష్, 2వ డివిజన్ ఇంచార్జి శ్రీనివాసన్, 50 వ డివిజన్ ఇంచార్జి మణి, భాస్కర్, దీనా, 5వ డివిజన్ నేతలు సురేంద్ర రెడ్డి, రంజిత్ రెడ్డి, శ్యామ్, నగర యువత సభ్యులు పవన్, 49 వ డివిజన్ ఇంచార్జి పురుషోత్తం, 23వ డివిజన్ కు చెందిన వైసిపి ప్రచార ప్రతినిధి అరుణ్, వెంకటేస్, కార్తీక్, 48వ డివిజన్ ప్రచార ప్రతినిధి వినాయకం, 47వ డివిజన్ కు చెందిన దళిత నాయకుడు శివకుమార్, గుడిపాల మండలానికి చెందిన గోళ్ళ హరిప్రసాద్ చౌదరి అనుచరులు జి గోవర్ధన్ నాయుడు, రవీంద్రబాబు, జి శివప్రసాద్ చౌదరి, జి వరదరాజులు నాయుడు, ఏ వెంకటేశులు నాయుడులు నారా లోకేష్ బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరిన నేతలను నారా లోకేష్ బాబు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. చిత్తూరులో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్, ఎంపీ అభ్యర్థి దగ్గు మల్ల ప్రసాదరావు గెలుపే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.



## పలమనేరుకు సీఎం జగన్మోహన్‌రెడ్డి రాక..

**పలమనేరు, మేజర్ న్యూస్:** ఈనెల 4వ తేదీన పలమనేరుకు సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి రాక సందర్భంగా బహిరంగ సభ ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా అడిషనల్ ఎస్‌పి. ఆరిపుల్లా, జిల్లా పోలీసు అధికారులు. సీఎం జగన్ శనివారం పలమనేరు రానున్న సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ,జిల్లా పోలీసు అధికారులు పలమనేరు గురువారం వచ్చి సంబంధిత స్థలాలను పరిశీలించారు. ఇందులో భాగంగా ఎంబిటి. రోడ్డులో రోడ్ షో స్థలాన్ని, అదేవిధంగా గంగవరం మండలం నందుగల శ్రీసాయి చైతన్య జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో ఎలిఫడ్ స్థలాన్ని కూడా ఎమ్మెల్యే వెంకటే గౌడతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు డీఎస్పీ మహేశ్వర్ రెడ్డి,సీఐ చంద్రశేఖర్, ఎస్సై సహదేవి, శివశంకర్,గంగవరం మండల సిఐ చిన్న గోవిందు, మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి మండి సుధా, ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర చందనం డిపోలను ఆకస్మిక తనిఖీ : టాస్క్‌ఫోర్స్ ఎస్పీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** ఎర్రచందనం డిపోలను స్టార్ స్పోర్ట్స్ ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఎర్ర చందనం వినియోగానికి కొన్ని డిపోలకు అటవీ శాఖ అనుమతులు మంజూరు కావడంతో గురువారం తిరుపతి పరిసర ప్రాంతాల్లోని ఎర్రచందనం ప్రైవేటు డిపోలను పరిశీలించి, తిరుచానూరు - పూడి మార్గం లోని ధృవప్రొడక్ట్స్ లో తమ బృందంతో కలసి తనిఖీలు చేశారు. డిపోలో ఎర్ర చందనం నిల్వలు, రిజిస్టర్‌ను తనిఖీ చేసి రిజిస్టర్ మేరకు నిల్వలు సరిగ్గా ఉన్నట్లు ధ్రువీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ పి. శ్రీనివాస్ మాట్లాడుతూ ధృవ ప్రొడక్ట్స్ లోని వివిధ రకాల రిజిస్టర్లు, ఎర్రచందనం రవాణాకు అనుమతులు మంజూరు చేశారని, వాటి పర్మిట్లు, గోడౌన్ లోని నిల్వలను సరి చూశామన్నారు. ఎక్కడ నుంచి ఎంత ఎర్రచం దనం వచ్చాయి, అందులో ఎన్ని ఉపయోగించారో మిగిలిన ఎర్ర చందనం వేస్ట్ లను కూడా పక్కాగా తనిఖీ చేశామ న్నారు. మిగిలిన డిపోలు కూడా రిజిస్టర్ తగిన విధంగా స్టాక్ ఉండే విధంగా సరి చూసుకోవాలని, అవకతవకలు జరిగినట్లు తమ దృష్టికి వస్తే అటవీశాఖ, టాస్క్ ఫోర్స్‌లకు ఎవరైనా సమాచారం ఇవ్వవచ్చని, సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా డిపో యాజమాన్యం పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ఈ తనిఖీల్లో డీఎస్పీ చెంచుబాబు, ఏసీఎఫ్ శ్రీనివాస్, ఎఫ్ఆర్వో మురళి పాల్గొన్నారు.



ఎర్రచందనం డిపోలో రిజిస్ట్రర్లను పరిశీలిస్తున్న టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## రామకుప్పంలో ఈదురుగాలులతో కూడిన వర్షం

**రామకుప్పం, మేజర్న్యూస్:** రామకుప్పం మండలంలో ఈదురు గాలులుతో కూడిన వాన కురుస్తోంది. కుప్పం నియోజకవర్గంలో ఎండ తీవ్రతకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు రావడంతో వర్షం కురుస్తోంది. మామిడి సీజన్ కావడంతో మామిడి పంటకు భారీ నష్టం వాటిల్లుతుందని రైతులు లబోదిబోమంటున్నారు. కాగా వాతావరణం చల్లబడిందని ప్రజలు సేద తీరుతున్నారు.



